

మిగతా 2లో

# కేటీఆర్, హరీష్‌లు టార్గెట్‌గా కవిత విమర్శ




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 16 నవంబర్ 2025 | పేజీలు : 10




# స్థానిక సమరానికి లైన్ క్లియర్!

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో పెరిగిన జోష్

- గ్యారెంటీలు అమలుకు నోచుకోక స్థానికంపై 2సం.లుగా ముందుకెళ్ళని సర్కార్

జూబ్లీ గెలుపు తర్వాత ఈనెల 17న జరిగే కేబినెట్ మీటింగ్లో స్తానికంపై నిర్ణయం తీసుకుంటామన్న సీఎం

బీసీ రిజర్వేషన్లు ఉంటాయా? ఊడుతాయా? అని ఆశావాహుల అనుమానం

బిసీ రిజర్వేషన్లపై కోర్టు మోకాలడ్డుతో పాత రిజర్వేషన్లే పక్కా! అంటూ ప్రచారం

రెండు సంవత్సరాలుగా పల్లెల్లో పడకేసిన పాలన

ఇకనైనా స్థానిక పాలనకు మోక్షం లభించేనా?

మిగతా 2లో




## రేవంత్ రెడ్డి మెప్పు కోసమే

# ఇష్టారితిగా మాట్లాడుతున్నవు

లిక్కర్ స్కామ్ లో చిక్కుకొని పార్టీని బ్రష్టు పట్టించి నాశనం చేసింది నువ్వు కాదా

మాజీ ఎమ్మెల్సి కవిత పై మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ అగ్రహం

మిగతా 2లో



## ఉమామహేశ్వరి ఆలయంలో కార్తీక సందడి!

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 15** శివ్వంపేట మండల కేంద్రంలో కొలువైన పురాతన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్లోళ్ల రమాదేవి తిరుపతిరెడ్డి పుణ్య దంపతుల సహకారంతో కార్తీకమాసం దీపాలు వెలిగించారు, వెలిగించడంతో ఆలయ పరిసరాలు దీపాల కాంతులతో వెలిగి పోతూ అందరిని ఆకట్టుకున్నాయి.అనంతరం ఉమా మహేశ్వర స్వామి దేవాలయమునకు వచ్చిన భక్తులకు పబ్బ స్వరూపారాణి రమేష్ గుప్త పుణ్య దంపతులు, పట్లోళ్ల రమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతులు. దర్శనమునకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల అన్నపూర్ణాదేవి, గోవిందరాజ్ గుప్తా పుణ్య దంపతులు,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు,శివ్వంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థానిక సమరానికి లైన్ క్లియర్!

**అందోలు, నవంబర్15, (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుతో స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయినట్లే అంటూ సోషల్ మీడియా వేదికగా భారీగా ప్రచారం జరుగుతోంది. జూబ్లీ గెలుపు పై సీఎం మాట్లాడిన సందర్భంగా ఈ నెల 17న స్థానికంపై కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో స్థానిక ఎన్నికలు జరగడం ఖాయమని సర్వత్రా చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు కాక గత కొంతకాలంగా స్థానిక ఎన్నికలను ఏదో ఓ సాకుతో ప్రభుత్వం ముందుకు జరుపుతూ వస్తోంది. స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే అంశంపై పలువురు సామాజిక వేత్తలు కోర్టులను ఆశ్రయించగా స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ నెలాఖరు లోపు నిర్వహించాలని న్యాయస్థానం ప్రభుత్వానికి టైం బాండ్ విధించగా.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడంతో పార్టీఇదే జోష్ తో స్థానిక ఎన్నికలకు వెల్లడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని, ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పకుండా వినియోగించుకుం టుందని రాజకీయ విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతు న్నారు. రెండు సంవత్సరాలుగా పల్లెల్లో పడకేసిన పాలన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సి ఉండగా అందుకు భిన్నంగా పల్లెల్లో స్పెషలాఫీసర్ల పాలన కొనసాగుతోంది. అయితే స్పెషల్ ఆఫీసర్లు స్థానికంగా ప్రజలకు అందుబాటులో లేని కారణం చేత సుమారు రెండు సంవత్సరాలుగా పల్లెల్లో ప్రజా అవసరాల నిర్వహణ సరిగా జరగడం లేదు. నిధులు లేక గ్రామంలో పారిశుద్ధ్యం, మంచినీటి నిర్వహణ, డ్రైనేజీల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, చెత్త సేకరణ వంటి ప్రధాన పనులు కూడా సరిగా జరగక పల్లెల్లో పాలన పడకేసింది. జూబ్లీ జోష్ తో నైనా ప్రభుత్వం స్థానిక సమరానికి సై అంటే పల్లె వాసుల సమస్యల పరిష్కారానికి సారథులు అందుబాటులోకి వస్తారని పల్లె ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కేటీఆర్ హరీష్‌లు టార్గెట్‌గా కవిత విమర్శ

**అగ్రనేతల అక్రమాల వల్లే జూబ్లీహిల్స్ లో ఓటమి**

**అన్నా.. సోషల్ మీడియాను వీడి ప్రజల్లోకి రా**

**కేటీఆర్‌కు కవిత సలహా**

**మెదక్( ప్రతినిధి) ప్రజాజ్యోతి : నవంబర్ 15 :** కేటీఆర్ సోషల్ మీడియాలోనే పోరాటం చేస్తున్నారని.. సమస్యల పై పోరాటం చేసేందుకు ప్రజలోకి రావాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సలహా ఇచ్చారు. మెదక్ జిల్లాలో కవిత పర్యటన రెండవ రోజు శనివారం కూడా సాగింది. మెదక్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ కు కళ్లకు గంతలు కట్టి బీఆర్ఎస్ ను అధోగతి పాలు చేశారన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికలు రాష్ట్రంలో ప్రతి పక్షం బలంగా లేదన్న విషయాన్ని గుర్తు చేసిందన్నారు. అన్నా కేటీఆర్ సోషల్ మీడియాలోనే ప్రజల సమస్యలు తీసుకు వస్తున్నాడని, సోషల్ మీడియాను వీడి ప్రజల్లోకి వచ్చి సమస్యల పై పోరాటం చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంగా సరైన పాత్ర పోషించడం లేదన్నారు. గ్రామాల్లో అధికార పార్టీపై వ్యతిరేకత ఉన్న జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఓటమికి ప్రతిపక్షం బలంగా లేకపోవడమే ఓటమి పాలైందన్నారు.

**హరీష్ రావుకు 400 ఎకరాల భూమి**

హరీష్ రావు పార్టీని మోసం చేయడం మానుకోవాల న్నారు. కృష్ణార్జున అనుకునేవాళ్ళు ఒకరి దెబ్బలు ఒకరు చర్చించుకు న్నారన్నారు. ఒక సభ సక్సెస్ అయితే కేసీఆర్ ని మోసినట్లు ఫీల్ అవుతున్నారని, ఆయన ముందు వీరంతా బచ్చలు అని పేర్కొన్నారు. హరీష్ రావు అవినీతిని బయటపెట్టిన సీఎం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రెడ్డిపల్లి, చిప్పలదుర్తి, తునికి గ్రామాల మధ్య హరీష్ రావు కు 400 ఎకరాల భూమి ఉందన్నారు. ఆయన భూమి కోసమే ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చారని విమర్శించారు. ఆ ప్రాంతంలో రిసార్ట్ నిర్మాణం చేసి ప్రజలను రానివ్వడం లేదన్నారు.

**గంగుల కమలాకర్ కోసమే ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్పు**

చిన్న చింతకుంటలో గంగుల కమలాకర్ కు 15 ఎకరాలు, నవీన్ రావు కు 18 ఎకరాలు భూమి ఉండడం అలైన్ మెంట్ మార్చారని రైతులు చెబుతున్నారని, నిజామా కదా నేతలే చెప్పాలన్నారు. నేతల కోసమే ట్రిపుల్ ఆర్ ను నీటిలో వాన పాముగా రింగులు గా మార్చారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి హాస్టల్ అద్దె రూ.లక్షా 6 వేలు తీసుకుంటున్నాడని, విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవన్నారు. ఐదేళ్లుగా విద్యార్థులు అవస్థలు పడుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఎలాంటివి కేసీఆర్ కు తెలిసి ఉండవని, తెలిస్తే ఆయన ఒప్పుకునే వారు కాదన్నారు.

# రేవంత్ రెడ్డి మెప్పు కోసమే ఇష్టారితిగా మాట్లాడుతున్నవు

మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 15 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను తీవ్రస్థాయిలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించినందుకు గాను మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,మాజీ కౌన్సిలర్ లతో, పార్టీ శ్రేణులతో కలిసి శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు..

ఈ సందర్భంగా మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిండ్ల. ఆంజనేయులు , నాయకులు, న్యాయవాది జీవన్ రావు లు మాట్లాడుతూ...మెదక్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మెదక్ లో నిస్సిగ్గుగా.. సమాజం తలదించుకునే విధంగా మాట్లాడారనీ, యావత్ తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కవిత తిన్నింటి వాసాలు లెక్కించే విధంగా, కన్నా తల్లి లాంటి పార్టీని, పార్టీ అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావును విమర్శిస్తూ మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. మీతో ఎవరున్నారు ఎవరు మాట్లాడిస్తున్నారు.. అనే స్పష్టంగా అర్థమవుతుంది అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విషయమై మీరు మాట్లాడిన విధానం మీ ట్వీట్లు అవమానకర రీతిలో ఉన్నాయనీ ఎమ్మెల్సీ కవిత పై ధ్వజమెత్తారు.పార్టీ పేరు మీద పార్లమెంట్ సభ్యురాలు అయ్యారనీ, మరోసారి అవకాశం ఇస్తే మీ అవినీతి వల్ల నగల దుకాణంలో బ్లాక్ మెయిల్ చేస్తూ అడ్డమైన దందాలు చేసి ప్రజాదారణ కోల్పోయరనీ ఆరోపించారు. 2019లో బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు గెలిస్తే మీరు పోటీ చేసిన నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోమీరు ఎందుకు ఓడిపోయారనీ ప్రశ్నించారు. కన్నతల్లి లాంటి పార్టీని అటు తండ్రిని మానసిక క్షోభకు గురి చేస్తూన్నారనీ మండిపడ్డారు. ఎంపీగా ఓడిపోయి తల్లి దగ్గర వెళ్ళి ఏడిస్తే కెసిఆర్ ఎమ్మెల్సీ ఇచ్చి పార్టీ ఆదరణ చూపించారు.అలాంటి పార్టీ మీద మెదక్ వచ్చి ఇష్టం వచ్చినట్టు నోరు పారేసుకుంటారా..? జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత రాష్ట్రంలో సంతోషంగా ఉంది ఇద్దరు మాత్రమే అన్నారు.ఒకరు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాగా మరొకరు కల్వకుంట్ల కవిత అన్నారు. నీ దుర్బుద్ధి, డబ్బు ఆశ తోటి అక్రమ దందాలు ఎన్నో చేసి లిక్కర్ స్కామ్ లో చిక్కుకొని పార్టీని భ్రష్టు పట్టి నాశనం చేసింది నువ్వు కదా అని ప్రశ్నించారు.ఒకవేళ లిక్కర్ స్కాం జరగకపోయి ఉంటే అక్రమ సంపాదన మీద ధ్యాస లేకుంటే పార్టీకి చెడ్డ పేరు వచ్చేది కాదన్నారు. నీ అక్రమ సంపాదన నీ లిక్కర్ స్కాం పార్టీని దెబ్బతీశాయన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పార్టీని కాపాడుకుం టూ పార్టీ శ్రేణులకు ధైర్యం చెబుతూ ముందుకు పోతా ఉంటే పార్టీని పలచన చేసే మాటలు మాట్లాడతావ, ఇకమీదట ఎక్కడ ఇలాంటి మాటలు మాట్లాడిన యావత్ తెలంగాణలో తగిన బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి తెచ్చుకుంటా న్నారనీ తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిం చారు. దీంతో నీ ద్వందనీతి ఏందో అర్థమ వుతుంది అన్నారు.రేవంత్ రెడ్డి మెప్పుకోసం, కాంగ్రెస్ పార్టీ మెప్పుకోసం ఇష్టం వచ్చినట్టు మాట్లాడతావ అని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎమ్మెల్సీ కవిత పూర్తిగా అవగాహన లేదన్నారు.మెదక్ జిల్లాలో కాళేశ్వరం రాకముందు పసుపులేరు హల్దీ వాగు ఎలా ఉండే.ఇప్పుడు ఎలా ఉండి అన్నారు. హల్దీ పరివాహక ప్రాంతం మొత్తం కూడా సస్యశ్యామలమై భూగర్భ జలాలు పెరిగి అద్భుతమైన పంటలు పండుతు న్నాయ న్నారు.అది మరిచి కాళేశ్వరం మీద అవాక్కులు చవాకులు మాట్లాడతావా అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. హరీష్ రావుకు 400 ఎకరాలు రెడ్డిపల్లి లో ఉందని అసత్యపు,అజ్ఞానపు మాటలు మాట్లాడుతున్నావనీ పేర్కొన్నారు.రెడ్డిపల్లి లో హరీష్ రావు కు 400 ఎకరాలు ఉంటే రైతులకు పంచుదాం రావాలని కవితకు సవాల్ విసిరారు. రెడ్డిపల్లి వద్ద హరీష్ రావుకు 400 ఎకరాలు ఉందని, నిరూపించకపోతే ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ప్రజలను, మీడియాను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తాం ఉందిలన్నారు. ఒకనాడు మెదక్ ఎలా ఉండే కెసిఆర్ వచ్చాక మెదక్ అభివృద్ధి ఎలా ఉందో చూసి మాట్లాడాలి అన్నారు.డబుల్ లైన్ రోడ్ తో మెదక్ అభివృద్ధి చెందింది అన్నారు.రైల్వే లైన్, జిల్లా ఎస్పీ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం, మెడికల్ కళాశాల, 100 పడకల ఆసుపత్రి ఇవన్నీ మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఉన్నప్పుడు. హరీష్ రావు నాయకత్వంలో వచ్చాయి అన్నారు. ఆ అభివృద్ధి నీకు కనపడలేదా అని ప్రశ్నించారు.ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో ప్రశ్నించకుండా, కేవలం బి ఆర్ ఎస్ పార్టీ మీద దుమ్మెత్తి పోయడానికి మెదక్ వచ్చినట్టుగా కనిపిస్తోందని అన్నారు.అసత్య ప్రచారాలు మానుకోవాలని నిజ నిజ తెలుసుకుని మాట్లాడాలని సూచించారూ.జూబ్లీ హిల్స్ ఎన్నికలు పూర్తిగా ఆనాగరికంగా జరిగాయన్నారు .అక్కడ నాయకులను బెదిరింపులకు గురి చేసి లోపర్చుకొని పార్టీలో చేర్చుకొని ఎన్నికలలో గెలిచారన్నారు.

## పొమ్మానాయక్ కొత్తచెరువు తాండలోని పాఠశాలలను తనిఖీ చేసిన ఎం.ఈ.ఓ. శ్రీనివాస్



కల్హేర్. 15. నవంబర్‌ట ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలంలోని కొత్తచెర్వు తండా, పొమ్మ నాయక్ తండా ప్రాథమిక పాఠశాలలను శనివారం మండల విద్యాధికారి శ్రీనివాసులు సందర్శించారు. ఈ మేరకు ఆయన పాఠశాలలో రికార్డులను, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ ప్రకారం విద్యా బోధన చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా బోధన జరుగుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మమత, శివకుమార్ పాల్గొన్నారు

## విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ విజేత హైస్కూల్‌లో ఘనంగా బాలలదినోత్సవ వేడుకలు



కల్హేర్. 15.నవంబర్. ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణం కేంద్రంలో గల విజేత హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమంగా విద్యార్థులే ఉపాధ్యాయుల స్థానంలో బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణ చేపట్టడం విశేషం. జిల్లా విద్యాధికారిగా ద్రాక్షాయని, డిప్యూటీ విద్యాధికారిగా ఖంసానాజ్, మండల విద్యాధికారిగా వైష్ణవి, ప్రిన్సిపాల్‌గా జస్వంత్, వైస్ ప్రిన్సిపాల్‌గా విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ…బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నాయకత్వ వైఖరి, బాధ్యత, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే మా లక్ష్యమని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టడం వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతో సందడిగా మారింది.

## ఖాజాపూర్‌లో వరి కొనుగోలు సబ్ సెంటర్ ప్రారంభం



సిర్గాపూర్ నవంబర్ 15(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో శనివారం నాడు సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ చిన్నపట్ల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ… రైతులకు పండించిన వరి పంటకు ప్రభుత్వానికి అమ్ముకోవడానికి కడ్పల్ సొసైటీ, ఐకేపీ సెంటర్ కు తీసుకెళ్లాలనంటే కడ్పల్ వెళ్లాల్సి వస్తుందని, రైతులకు దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బంది కలుగకుండా సొసైటీ ఛైర్మన్ వరి సబ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ శ్రీకాంత్ రెడ్డి, పండరి పటేల్, నరేష్, తుకారాం, కేశనాయక్, రామ్ సింగ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో భగవాన్ శ్రీ బిర్సా ముండా జయంతి వేడుకలు

సంగారెడ్డి , నవంబర్ 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ అటవీ జాతుల స్వాతంత్ర సమరయోధుడు, జానపద నాయకుడు భగవాన్ శ్రీ బిర్సా ముండా జయంతి వేడుకలు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన మహోన్నత పోరాటాన్ని స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ– భారత అటవీ జాతుల స్వాతంత్ర పోరాటానికి బిర్సా ముండా ప్రేరణాత్మక చిహ్నమని, ఆయన జయంతి దేశవ్యాప్తంగా గౌరవంతో జరుపుకుంటున్నామన్నారు. ఆధునిక శాస్త్ర




విజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుని బ్రిటిష్ పాలనలో జరిగిన దోపిడీని బిర్సా ముండా అర్థం చేసుకున్నారని వివరించారు. ఆరోజుల్లో నేటి బీహార్%-%జార?ండ్ ప్రాంతాల్లో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి ఆయన సారథ్యం వహించారని, కేవలం 22 ఏళ్ల వయసులోనే బ్రిటీషర్లపై యుద్ధాన్ని ప్రకటించి అటవీ జాతుల హక్కుల కోసం అప్రతిహతంగా పోరాడారని గుర్తుచేశారు. అటవీ జాతుల హక్కులు, గిరిజనుల అభ్యున్నతి, స్వాభిమాన రక్షణ కోసం బిర్సా ముండా చేసిన త్యాగాలు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు దీపిక, ప్రతిభ , గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్'తో సత్వర న్యాయం: జడ్జ్

### అదాలత్ తీర్పు.. అంతిమ తీర్పు
### జూనియర్ సివిల్ జడ్జ్ హేమలత

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) కక్షిదారులు చిన్న చిన్న కేసుల్లో కక్షలు, కార్పన్యాలు పెంచుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా ఇరు వర్గలకు లోక్ అదాలత్'తో సత్వర న్యాయం చేకూరుతుందని జూనియర్ సివిల్ జడ్జి హేమలత అన్నారు. శనివారం నర్సాపూర్ కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించగా జూనియర్ సివిల్ జడ్జ్ పాల్గొని మాట్లాడారు.. గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో ఇరు వర్గాలు తగాధపడి కోపతాపాలు పెంచుకొని




పరస్పరం కేసులు నమోదు చేయించుకుని కోర్టుకు చేరిందంటే వాదోపవాదాలు, వాయిదాలతో కాలం గడుస్తుందని, తద్వారా ఇరు పక్షాలు సమయాన్ని వృధా చేసుకోకుండా లోక్ అదాలత్'ను ఆశ్రయిస్తే సత్వర న్యాయం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పని న్యాయమూర్తి పేర్కొన్నారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాఘు వేందర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది సుధాకర్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపారాణి, లీగల్ సర్వీస్ బెంజ్ మెంబర్ న్యాయవాది మధు శర్మ, సీనియర్ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు రవి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరెంట్ సూర్య ప్రకాష్, లీగల్ సర్వీస్ సిబ్బంది కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ

### సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు ఉత్సవ సంబరాలు

కల్హేర్. 15. నవంబర్ ప్రజా జ్యోతి .. సంగారెడ్డి జిల్లాలోని స నారాయణఖేడ్ నియోజకవర్గం 16వ తేదీ బస్సుయాత్ర వస్తుంది అని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ ఆనంద్ తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26 నా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ ఉద్దేశించి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రను నిర్వహించి సిపిఐ పార్టీ ఇంటింటా గొంతును తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలియజేశారు ఇదే సందర్భంగా రేపు నారాయణఖేడ్ లో బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుంది అని



ప్రతి ఒక్కరూ సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవాలని పార్టీ నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సుజాత నిర్వహించు కోవడం జరుగుతుంది ఇంటికి ఒక మనిషి ఊరుకో బండి అనే పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ యాత్ర కొనసాగుతుందని అన్నారు అందులో భాగంగానే మెదక్ నుండి నారాయణఖేడ్ కు విచ్చేస్తున్న బస్సు యాత్రకి పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు శ్రేయోభి లాషులు బస్సు యాత్రకి స్వాగతం పలికి అంబేద్కర్ చౌక్ వద్ద సమావేశం విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం అర్పించేదగిన విషయం అన్నారు కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు చిరంజీవి అశోక్ సతీష్ ప్రేమ్ తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు



## ప్రభుత్వ సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ని గెలిపించాయి

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 14: ప్రభుత్వ సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ని గెలిపించాయి అని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి అన్నారు,శివ్వంపేట మండలం లచ్చిరెడ్డి గూడెం లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ సాధించిన విజయాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా లచ్చిరెడ్డి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పై నమ్మకంతో రాష్ట్ర అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని ఈ ఘన విజయాన్ని అందించారు అని అన్నారు,ప్రజాపాల ప్రభుత్వానికి మద్దతు తెలిపే విధంగా భావిస్తున్న అని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కూడా ఇదే ఉత్సాహంతో కార్యకర్తలు అందరూ పనిచేయాలని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో లచ్చిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

### జూబ్లీహిల్స్ విజయం తెలంగాణ ప్రజల విజయం,,,,



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 14: తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వైపు ఉన్నారని తెలిపే విజయం జూబ్లీహిల్స్ విజయమని,కాంగ్రెస్ పై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసింది కాబట్టే మరోసారి తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఘనవిజయాన్ని కానుకగా అందించారు అని శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు,శివ్వంపేట మండల కేంద్రంలో రోడ్డుపై టపాసులు కాల్చి,ఒకరికొకరు మిఠాయి తినిపించు కుంటూ సంబరాలు చేసుకున్నారు,ఈ కార్యక్రమంలో బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,బిజిలిపురం సత్తయ్య,మంతూరి రమేష్ గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,దావూద్ భాయ్, తిరుపతి రాథోడ్, ఇసుగారి అరుణ్,వజ్జ శీను,సరిగారి హరి, కార్తీక్, మహేష్, సోను, భరత్, బీస్కుంది సంతోష్, ముత్యాలు,భాస్కర్, తదితరులు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు,

# వృద్ధులు మన సమాజం యొక్క అమూల్యమైన సంపద

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




సంగారెడ్డి , నవంబర్ 15, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- మహిళా శిశు వయోవృద్ధులు దివ్యాంగుల ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం లో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా సీనియర్ సిటిజెన్స్ వాగ్దాన్ కార్యక్రమం కొనసాగిం ది. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా జిల్లా అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు . ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడారు... వృద్ధులు మన సమాజం యొక్క అమూల్యమైన సంపద. వారి అనుభవం, జీవన జ్ఞానం భవితరాలకు దారి చూపే మార్గదర్శకం. స్థిరమైన ప్రగతికి సీనియర్ సిటిజన్స్ యొక్క ఆలోచనా పటిమ, అనుభవం బలమైన ఆధారంగా నిలుస్తాయి అని , సమాజ అభివృద్ధి,కి తోడ్పడతాయని అన్నారు.

భారతదేశంలో వృద్ధుల జనాభా శాతం నిరంతరం పెరుగుతున్నప్పటికీ, వారు ఎదుర్కొంటున్న కుటుంబ, ఆస్తి, ఆరోగ్య సంబంధిత సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆధునిక సమాజ మార్పులకు అనుగుణంగా కుటుంబ వ్యవస్థలు మారిపోవడం వల్ల వృద్ధులపై నిర్లక్ష్యం, ఒంటరితనం పెరుగుతున్నాయ న్నారు. వృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావడం, పెన్షన్ పథకాలు, ఆస్తి హక్కుల రక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. కొంతమంది ఎన్జీవోలు కూడా వృద్ధుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ప్రశంస నీయం అని అన్నారు. తల్లిదండ్రుల మరియు వయోవృద్ధుల పోషణ-సంక్షేమ చట్టం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. వృద్ధుల సంరక్షణలో ఎక్కడైనా సమస్యలు ఉంటే మహిళా-శిశు సంక్షేమ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కే. లలిత కుమారి మాట్లాడుతూ తల్లిదండ్రులను మానసికంగా లేదా శారీరకంగా వేధించే ఘటనలు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 14567కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి కౌన్సిలింగ్ ద్వారా సమస్య పరిష్కారం దిశగా శాఖ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ వసంత రావు , డాక్టర్, నాగ నిర్మల ,ప్రోగ్రాం ఆఫీసర్ మదర్ అండ్ చైల్డ్ కేర్ డాక్టర్ శశాంక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇమ్యునైజేషన్ అండ్ వ్యాక్సిన్, యూత్ అండ్ స్పోర్ట్స్ వెల్ఫేర్ ఆఫీసర్ కాసిం బేగ్, డి ఆర్ డి ఓ పెన్షన్ విభాగం షహవర్ బేగం , బాలల సంరక్షణ అధికారి రత్నం, వయోవృద్ధులు దివ్యాంగులు శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

సంగారెడ్డి , నవంబర్ 15 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్యక్షులు మరియు కార్యదర్శి అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా ఈరోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిదిగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు అంజయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రంథాలయాలలో పూర్వము నుండి నేటి వరకు పుస్తకాల ప్రాముఖ్యత, లభ్యత, ఉపయోగం, పఠన ఆసక్తి, ఒక పుస్తకానికి ఉండే ప్రాధాన్యత గురించి సమీక్ష వంటి అంశాలను వ్యక్త పరచడం జరిగింది. పుస్తక ప్రదర్శనలో బహు భాషా పుస్తకాలు అనగా తెలుగు,ఆంగ్లం, ఉర్దూ,హిందీ, తో పాటు దాతలు బహుకరించిన పోటీ పరీక్షల, సాహిత్యం, ఆయుర్వేదం,న్యాయ సంబందిత పుస్తకాలు ఉంచబడినవి వాటిని గ్రంథాలయ అధ్యక్షులు, పాఠకులు,సాహితీ మూర్తులు మరియు పాఠశాల బాల బాలికలు తిలకించారు. గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోబారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు, తదితరులు హాజరయ్యారు.



# అంజన్న సన్నిధిలో భక్తుల సందండి

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 15: మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో కార్తిక శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది.ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం,ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రధాన అర్చకులు దేవదత్త శర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ,శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.

